క్లుప్తంగా

రుణమాఫీ తక్షణమే అమలు చేయాలి

దమ్మపేట: రైతులకు రుణమాఫీ చేస్తానని ఇచ్చిన హామీను తక్షణమే అమలు చేయాలని సీపీఐ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కర రావు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో సీపీఐ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దళితబంధు, ఇళ్లు లేని ప్రతీ ఒక్కరికి డబుల్ బెడ్రూం మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తంగెళ్లమూడి శివకృష్ణ, దస్తగిరి, బెజవాడ రాము, బత్తుల సాయి పాల్గొన్నారు.

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడి నియామకం

అశ్వారావుపేటరూరల్: బహుజన్ సమాజ్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షుడిగా వి.నాగమహేశ్వరరావును నియామకం చేసినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు మడకం ప్రసాద్ దొర తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పార్టీను మరింత బలోపేతం చేసేందుకు నియోజకవర్గ అధ్యక్షుడిని నియమించినట్లు తెలిపారు.

మిగులు భూములను కార్మికులకు పంచాలి

అశ్వారావుపేటరూరల్: రాష్ట్రంలోఉన్న మిగులు భూముల్ని వ్యవసాయ కార్మికులకు పంచాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ జిల్లా నాయకులు గోగినపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ కార్మికుడికి పెన్షన్ ఇవ్వాలని, జీవిత బీమా కల్పించాలని, వ్యవసాయ కార్మికుల పేర్లు నమోదు చేసి పీఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు వాసం బుచ్చిరాజు, సర్పంచ్‌లు భూలక్ష్మి, లక్ష్మణ్‌రావు, గోవింద్, లక్ష్మీ, కల్లయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి

గుండాల: పినపాక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఈ నెల 30 ఆళ్లపల్లి మండలంలో పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శి పాయం నర్సింహారావు, బాబాలు తెలిపారు. శనివారం మండలంలోని మర్కోడులో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడగా ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, జెడ్పీటీసీ కొమరం హనమంతు, పీఏసీఎస్ చైర్మన్ గొగ్గెల రామయ్య, సర్పంచ్ కొమరం శంకర్‌బాబు, కిషోర్‌బాబు, వెంకటేష్, బాబు, వెంకటేశ్వర్లు, సాయన్న, వెంకన్న, అతహార్, ఖయ్యూం, రాంబాబు, సత్యనారాయణ, సతీష్ పాల్గొన్నారు.

రైతులపై పన్ను భారం

బూర్గంపాడు: పంటల సాగుపై రైతులకు వచ్చే ఆదాయంపై కేంద్ర ప్రభుత్వం ఆదాయ పన్ను విధించేందుకు యోచిస్తోందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి నాయకులు డి.పున్నంచంద్ ఆరోపించారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారు వివేక్ ఒబెరాయ్ రైతులపై ఆదాయపన్ను వేసే సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించటం అనుమానాలకు తావిస్తుందన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మణుగూరు రూరల్: మణుగూరు ఏరియా సింగరేణి బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం-2023 క్యాలెండర్‌ను ఏరియా ఇన్‌చార్జ్ జీఎం జి.నాగేశ్వరరావు శనివారం ఆవిష్కరించారు. ఏరియా సింగరేణి బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, పీకేఓసీ ప్రాజెక్ట్ అధికారి లక్ష్మీపతిగౌడ్, సభ్యులు డి.వీరభద్రయ్య, శ్రీనివాసరావు, రమేష్, మధుబాబు, శ్రీనివాస్, షబ్బీరుద్దీన్, సర్వర్ నబీ, శోభన్, అబ్దుల్ రవూఫ్ పాల్గొన్నారు.

'వాయిస్ ఫర్ గర్ల్స్'తో విజ్ఞానం

దమ్మపేట: 'వాయిస్‌ఫర్‌గర్ల్స్' కార్యక్రమంతో బాలికలకు విజ్ఞానం, నైపుణ్యాలను అందించనున్నట్టు ఆ సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ అనంత ఇజ్రాయెల్ ఆలీవర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని దుర్గం గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెండో రోజు వీ ఫర్ వాయిస్ అవగాహన కలిగేలా బాలికలను వీ ఆకారంలో కూర్చోబెట్టి వినూత్నంగా నిర్వహించారు. ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనూష భరద్వాజ్, హెచ్‌ఎం విజయలక్ష్మి, డిప్యూటీ వార్డెన్ నాగమణి సిబ్బంది పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరం సందర్శన

చంద్రుగొండ : మండలకేంద్రం చంద్రుగొండలోని రైతువేదికలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని మండల అధికారులు శుక్రవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఎంపీడీఓ అన్నపూర్ణ డాక్టర్లు బి.రఘునంద, సాయిబాబు, ఎంపీఓ తులసీరాం, సెక్రటరీ ఉపేందర్, హెచ్‌వీ ఎండీ ఇమాం, సిబ్బంది పాల్గొన్నారు.

జాతరకు వేళాయె..

తరలిరానున్న పక్క రాష్ట్రాల భక్తులు

- ఈనెల 31 నుంచి మారాయిగూడెం, చిరుమళ్ల జాతరలు
- సర్వం సిద్ధం చేసిన కమిటీలు

SUNDAY SPECIAL



మారాయిగూడెం జాతరలో వనదేవతను తీసుకొస్తున్న దృశ్యం (ఫైల్)



మారాయిగూడెం జాతరకు సిద్ధం చేసిన అమ్మవారి గద్దెలు

దుమ్ముగూడెం/ కరకగూడెం: కోరిన కోర్కెలను తీర్చే వన దేవత జాతరకు సమయం ఆసన్నమైంది.ఆదివాసీల ఇలవేల్పు మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచిన మండలంలోని మారాయిగూడెం సమ్మక్క-సారలమ్మ మినీ జాతరకు సిద్ధం అయ్యింది. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు నాలుగు రోజుల పాటు జాతరను నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. దేవరబాలలుగా సోడి శాంతమ్మ, మడకం అచ్చమ్మ, నాగులమ్మగా తిమ్మ శాంతమ్మల పర్యవేక్షణలో ప్రతీ జాతరను నిర్వహిస్తారు. మారాయిగూడెం మినీ మేడారం జాతరకు వివిధ రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు వచ్చి అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకుంటారు. ఆలయ ప్రాంగణంలోని గద్దెలకు నూతన రంగులు వేసి అలంకరించారు. జాతర విషయాలను తెలిసేలా వాల్ పోస్టర్ల ద్వారా ప్రచార కార్యక్రమం చేపట్టారు. జనవరి 31 నుంచి మంగళవారం మండమేలుగటతో జాతరను ప్రారంభిస్తారు. ఫిబ్రవరి 1న బుధవారం సారలమ్మ గద్దెలను శుద్ధిచేసి దర్శనం కలిగిస్తారు. 2న గురువారం సమ్మక్క గద్దెలను శుద్ధిచేసి దర్శనం కలిగిస్తారు. 3న సమ్మక్క-సారలమ్మలకు భక్తులు మొక్కులను చెల్లించుకుంటారు. జాతర జరుగు నాలుగురోజుల పాటు గిరిజన సంస్కృతిక కార్యక్రమాలను జాతరలో నిర్వహిస్తారు.

ఐదు రాష్ట్రాల నుంచి..

మారాయిగూడెం జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన ఆదివాసీలు జాతరకు హాజరై తమ మొక్కులు చెల్లించుకుంటారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతరకు వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ తగిన ఏర్పాట్లు చేయనుంది. వేలాదిగా తరలివచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేస్తున్నారు.

ఐదు రోజుల పాటు చిరుమళ్ల జాతర

మండల పరిధిలోని చిరుమళ్ల గ్రామంలో శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర సందడి ప్రారంభం కానుంది. ఈ క్రమంలో భక్తజనం వన దేవతలకు మొక్కులు చెల్లించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 31 నుండి వచ్చెనెల 4 వరకు జాతర జరగనుంది.



చిరుమళ్లలో ఏర్పాటు చేసిన స్వాగత తోరణం



గద్దె వద్ద పూజలు నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్)

40 ఇల వేల్పులతో సమ్మేళనం.. ప్రారంభమైన ఉపవాస దీక్షలు

వేలాది మంది జనసముహం నడుమ కోలాహలంతో ఆదివాసీ సాంస్కృతి ప్రదర్శనల నడుమ సుమారు 40 ఇలవేల్పులతో సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలుపుతున్నారు. అంతే కాకుండా సమ్మక్క-సారలమ్మ ఉపవాస దీక్ష ఉత్సవాలు ప్రారంభంకాగా వచ్చే నెల 5 వరకు కొనసాగనున్నాయి. కాగా ఈ జాతరకు ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఓరిస్సా, తెలంగాణలో వివిధ ప్రాంతాల నుండి రానున్నారు.

కార్యక్రమ వివరాలు

ఈనెల 31న జాతర ప్రారంభోత్సవం రాత్రి 12 గంటల వరకు మేలుకొలుపు, ఫిబ్రవరి 1న ఉదయం 10 గంటలకు ఇలవేల్పులు, 2న మధ్యాహ్నం 1.30 గంటలకు వనదేవతలు గుడికి రావడం, శ్రీ సమ్మక్క దేవతకు పగిడిద్ద రాజుతో కళ్యాణం, 3న శంకుపండుగ దేవ దర్శనం, భక్తులు మొక్కులు చెల్లించుట, 4న గుడి నుంచి దేవతలు వనప్రవేశం కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

జాతరకు సర్వం సిద్ధం



మారాయిగూడెంలో నిర్వహించే శ్రీ సమ్మక్క-సారలమ్మ అమ్మవారి జాతరకు సర్వం సిద్ధం చేశాం. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. జాతర 4రోజుల పాటు రాత్రి వేళల్లో గిరిజన సంప్రదాయ నృత్యాలతో భక్తులను ఆకట్టుకోనుంది.

– దేవర బాలలు సోడి శాంతమ్మ, మడకం అచ్చమ్మ

పంచాయతీ తరఫున పూర్తి సహకారం



మారాయిగూడెంలో జరిగే శ్రీసమ్మక్క-సారలమ్మ మినీ జాతరకు పంచాయతీ తరఫున పూర్తి సహాయసాకారాలు అందజేస్తాం. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం మంచినీటి సరఫరా, శానిటేషన్ పనులను చేపట్టి జాతర విజయవంతం అయ్యేందుకు పంచాయతీ తరుపున సహకరిస్తాం.

– తొడెం తిరుపతిరావు, సర్పంచ్, మారాయిగూడెం

గిరిజన సంప్రదాయంతో జరుపుతాం



మా ఆదివాసీల ఇలవేల్పు అయిన సమ్మక్క-సారలమ్మ జాతరను ప్రతి రెండేళ్ల ఒకసారి మా గ్రామంలో పూర్తిగా గిరిజన సంప్రదాయాల నడుమ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తాం. వన దేవతలను దర్శించుకొని ఆశీర్వచనం పొందడానికి భక్తులు తండోపతండాలుగా వస్తుంటారు.

– చందా వీరయ్య పూజారి, చిరుమళ్ల

వైభవంగా నిర్వహిస్తాం..



ఈ ఏడాది సమ్మక్క-సారలమ్మ జాతరను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం. ఆదివాసీ గిరిజన తెగలకు సంబంధించిన 40 ఇలవేల్పులతో భారీ సమ్మేళనం నిర్వహిస్తున్నాం. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం. సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని వన దేవతల ఆశీస్సులు పొందాలి.

– చందా లింగయ్య, మాజీ ఎమ్మెల్యే, (ఆదివాసీ జాతీయ జేఏసీ కన్వీనర్)

ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ



కొలువుదీరిన శ్రీ ముత్యాలమ్మ తల్లి

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని నారం వారిగూడెం కాలనీ వద్ద శనివారం నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రతిష్ఠ అనంతరం అమ్మవారికి కుంభాభిషేకాలు, మహాపూర్ణావతి, నీరాజన మంత్ర పుష్పాలు, అభిషేకాలు చేశారు. అమ్మవారిని వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు సోయం వీరభద్రం దర్శించుకొని పూజలు చేసి, ఆలయానికి రూ.5వేల నగదును వితరణగా అందించారు. అనంతరం ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే..

ఈమేరకు ఆలయంలో కొలువుదీరిన శ్రీ ముత్యాలమ్మ తల్లిను ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దర్శించుకున్నారు. ఆలయం వద్దకు వెళ్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారం రాధా, బీఆర్ఎస్ నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, తాడేపల్లి రవి, యూఎస్ ప్రకాశ్‌రావు, ఆలయ కమిటీ బాధ్యులు ఉన్నారు.

న్యూట్రీషియన్ కిట్ల పంపిణీ

మణుగూరుటౌన్: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం కేసీఆర్ న్యూట్రీషియన్ కిట్లను డాక్టర్ శివకుమార్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భిణులు ప్రభుత్వాస్పత్రిలోనే కాన్పు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

భాస్వరం వినియోగం తగ్గించాలి



మాట్లాడుతున్న ఏడీఏ తాతారావు

బూర్గంపాడు: పంటల సాగులో రైతులు భాస్వరం వినియోగాన్ని తగ్గించుకోవాలని మణుగూరు వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు తాతారావు సూచించారు. ఇరవెండి గ్రామంలో భూమిలోని భాస్వరాన్ని పూర్తిస్థాయిలో కరిగించే బ్యాక్టీరియా మీద పీఎస్‌బీ క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. గ్రామానికి చెందిన ప్రకాశ్ అనే రైతు సాగు చేసిన వరిలో భాస్వరాన్ని కరిగించే పీఎస్‌బీ ప్రక్రియను డెమో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతు పీఎస్‌బీ వలన భూమిలో వృధాగా పడివున్న భాస్వారాన్ని కరిగించి మొక్కలకు అందించే చర్యలు వేగవంతమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్సా లక్ష్మీ, ఏఈఓ రవితేజారెడ్డి, బీటీఎం రవికుమార్, వల్లూరిపల్లి వంశీకృష్ణ, తాళ్లూరి రాధాకృష్ణ, మాడపాటి ప్రకాశ్‌పాల్గొన్నారు.

'అధికారులపై చర్యలు తీసుకోవాలి'



మాట్లాడుతున్న సత్యనారాయణ

భద్రాచలంటౌన్/భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలో గిరిజనేతరులు ప్రభుత్వం భూములను ఆక్రమించిన పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని ఏపీఆర్‌జేసీ సమీపంలో ఆదివాసీ గిరిజనులు గుడిసెలు వేసుకున్న ప్రదేశంను శనివారం గోండ్వాన సంక్షేమ పరిషత్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ...ప్రభుత్వ భూములను కబ్జా చేసి రియల్ దందా చేస్తున్న వారిపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపంచారు. హైకోర్టు నోటీసులతోనైన అధికారులు తమ పద్ధతి మార్చుకోని ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్, సెక్రటరీ కిష్టాశ్రీనివాస్, ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షుడు యలకం రామకృష్ణ, కాకా సురేష్, అప్క వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

గుండాల: కేంద్రంలో నరేంద్రమోదీ అనుసరిస్తున్న మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎంపీపీ ముక్తి సత్యం, పీవైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి ఐలయ్యలు పిలుపునిచ్చారు. మండలంలో పీవైఎల్ 7వ మండల మహాసభను శనివారం మండలంలోని చీమలగూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఓట్ల కోసం కులాల, మతాల మధ్య చిచ్చు పెడుతున్నాయని ఆ కుట్రలను తిప్పికొట్టాలన్నారు. అనంతరం పీవైఎల్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు, అరెం నరేష్, యాసారపు వెంకన్న, ఈసం మంగన్న, పీవైఎల్ జిల్లా కార్యదర్శి పరశక రవి, జిల్లా నాయకులు లాజర్, జార్జి, ప్రమోద్, మానాల ఉపేందర్, భాస్కర్, రమేష్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలపై భయం వీడాలి

మణుగూరు టౌన్ : పదో తరగతి పరీక్షలపై విద్యార్థుల్లో ఉన్న భయాన్ని వీడాలని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. శనివారం మణుగూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు పరీక్షలపై భయాందోళన చెందకుండా క్రమశిక్షణతో విద్యనభ్యసించి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. తద్వారా పరీక్షలను ఆసక్తిగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలపై ఆందోళన



చర్ల: ఆందోళన నిర్వహిస్తున్న రైతులు, నాయకులు

చర్ల: అప్రకటిత విద్యుత్ కోతలపై రైతులు ఆందోళన చేపట్టారు. మండల కేంద్రమైన చర్లలో అంబేడ్కర్ సెంటర్‌లో గల ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. రైతుల ధర్నాతో ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అక్కడి నుంచి రైతులు, అఖిల పక్షం నాయకులు ర్యాలీగా విద్యుత్ కార్యాలయానికి చేరుకొని కార్యాలయాన్ని ముట్టడించారు. చర్ల ట్రాన్స్‌కో సబ్ డివిజన్ ఇన్‌చార్జ్ ఏడీఈ వేణు రైతులు అఖిల పక్షం నేతలతో మాట్లాడారు. త్వరలోనే నిరంతరామంగా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. రైతులకు మద్దతుగా ఎంపీపీ గీదా కోదండరామయ్య, టీపీసీసీ సభ్యులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లపు దుర్గాప్రసాదరావు, పార్టీ మండలాధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు జవ్వాది రవిచంద్రకుమార్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, నాయకులు అంకా వెంకట్, శ్రీదర రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయాలను ముట్టడిస్తాం

దమ్మపేట: మండల పరిధిలోని విద్యుత్ కార్యాలయాలు, సబ్‌స్టేషన్‌లను ముట్టడిస్తామని ములకలపల్లి జెడ్పీటీసీ సున్నం నాగమణి అన్నారు. శనివారం మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో మండల కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. మద్దిశెట్టి సత్యప్రసాద్, కొమరం ప్రసాద్, చీకటి శ్రీనివాసరావు, షూకూర్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

అన్నపురెడ్డిపల్లి: మండలకేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

గొత్తికోయలకు వితరణ

దుమ్ముగూడెం: మండలంలోని నారాయణరావుపేట పంచాయతీ పరిధిలోని సిరిగుండం వలస ఆదివాసీ గొత్తికోయ గ్రామంలో దుమ్ముగూడెం పోలీస్, 141 సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని గొత్తికోయలకు సోలార్ ల్యాంప్‌లు, చీరలు, లుంగీలు, బెడ్ షీట్స్, టీ షర్టులు, దోమ తెరలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పోలీసు అధికారులు సమావేశమై గ్రామంలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రేవతి, సీఐ దోమల రమేష్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్ల పంపిణీ



కిట్లు అందజేస్తున్న పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు రూరల్ : మండల పరిధిలోని విజయనగరం, బెస్తగూడెం గ్రామాల యువకులకు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గుండగాని నాగేశ్వరరావు, తాటి బుచ్చిబాబు, తాటి భాను, గుండగాని భాస్కర్, మీసాల నరేష్, కలేటి నాగేశ్వరరావు, తమ్మిశెట్టి సాంబ, పొనగంటి రవి, నవీన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం: క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం మండలకేంద్రంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామలకు చెందిన యువతకు ఉచితంగా వాలీబాల్ కిట్లను అందజేసి మాట్లాడారు. అనంతరం ఉపసర్పంచ్ అత్తె సత్యనారాయణ, నాయకులు ఎర్ర సురేష్, పూనెం శంకరయ్య, జలగం క్రిష్ణ, బిజ్జ రామనాథం తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే లక్ష్యం..



పినపాక: శంకుస్థాపన చేస్తున్న రేగా కాంతారావు

పినపాక: ఆరోగ్య తెలంగాణనే ప్రభుత్వ లక్ష్యమని, కార్పొరేట్ హాస్పిటల్‌కు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రులను తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఈ మేరకు శనివారం పినపాక మండల హెడ్‌క్వార్టర్‌లో రూ.కోటి 56 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వాస్పత్రికి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వాస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలనేదే సీఎం కేసీఆర్ గారి లక్ష్యం అని తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మహిళలకు ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీఓ శ్రీనివాసరావు, ఆత్మ చైర్మన్ భద్రయ్య, సొసైటీ చైర్మన్ రవి శేఖర్ వర్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి

మణుగూరు రూరల్ : డిజిటల్ లైబ్రరీని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సూచించారు. మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయితీ ఫైర్ స్టేషన్ సమీపాన రూ.15 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన డిజిటల్ లైబ్రరీని విప్ రేగా కాంతారావు ప్రారంభించారు.

లింగమంతుల జాతర ఏర్పాట్ల పరిశీలన

మణుగూరు, అశ్వాపురం మండలాల సరిహద్దు ప్రాంతమైన రేగులగండి గ్రామంలో కొలువుదీరిన యాదవుల ఆరాధ్యదైవం శ్రీ భవాని లింగమంతుల స్వామి వారి జాతర ఏర్పాట్లను ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పరిశీలించారు. తొలుతగా భవాని లింగమంతుల స్వామి వారిని ఎమ్మెల్యే రేగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి జాతర కరపత్రాలను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 5,6 తేదీల్లో జరిగే లింగమంతుల జాతరకు సంబంధించి ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఎంపీపీ కారం విజయకుమారి, జెడ్పీటీసీ పోశం నరసింహరావు, సర్పంచ్ బచ్చల భారతి, నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక.....

అశ్వాపురం: మండల పరిధిలోని అమ్మగారిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ జాని షాహిద్ శనివారం మణుగూరులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ మండలాధ్యక్షుడు కోడి అమరేందర్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సీనియర్ నాయకుడు సత్యనారాయణరెడ్డి, లోహిత్ యాదవ్, కరకపల్లి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

భద్రాచలంటౌన్: భద్రాచలం ఏజన్సీలో చదవును మధ్యలో వదిలేసిన ఆదివాసీ విద్యార్థులకు చదువును కొనసాగించే విధంగా ఆశ్రిత ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చేయూతను ఇవ్వడం జరుగుతుందని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలువాయి ఉషాకిరణ్ అన్నారు. పట్టణంలోని గిరిజన అభ్యుదయ భవనంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన వివరాలను వెల్లడించారు. పేద ఆదివాసీ విద్యార్థులు చదువును కొనసాగించేందుకు ఇబ్బంది పడే వారి వివరాలు మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, మేడా విజయ్ కుమార్, సురేష్, కంగాల వసంత తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

దుర్వాసన బాబోయ్..



మణుగూరు మున్సిపాలిటీ అంబేడ్కర్ సెంటర్ ప్రాంతంలో చికెన్ మార్కెట్ వెనుక భాగంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా దర్శనమిస్తోంది. ఇళ్లలోని మురుగునీరు ప్రవహించేందుకు సరైన డ్రెయినేజీ వ్యవస్థలేక మురుగునీరు నిల్వ ఉంటోంది. దీంతో అక్కడ దుర్వాసన వెదజల్లుతోంది. ఆ ప్రాంతంలోని ప్రజలు, పాదాచారులు దుర్వాసనకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమలు సైతం వృద్ధి చెంది స్థానిక అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. - మణుగూరురూరల్

ప్రశ్నించాల్సిన అధికారి: మురళి, మున్సిపల్ కమిషనర్, మణుగూరు
ఫోన్ నెంబర్: 9849909514